## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

**పూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
ట్రాక్టర్‌బోల్తాపడి డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన గురువారం వికారాబాద్‌జిల్లా పూడూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ ఇంచార్జీ ఎస్ఐ విఠల్‌రెడ్డి కథనం ప్రకారం వికారాబాద్‌జిల్లా చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన పట్నం మల్లయ్య అనేవ్యక్తి, అదే గ్రామానికి చెందిన పట్లోళ్ల శ్రీకాంత్‌రెడ్డి వద్ద ట్రాక్టర్‌ను నడపడానికి డ్రైవర్‌గా కుదిరాడు. గురువారం మధ్యాహ్నం సుమారు 2 గంటల ప్రాంతంలో గ్రామంనుండి పొలాల్లోకి వెళ్లేందుకు చిన్న పానాదిగుండా ట్రాక్టర్‌ను తీసుకు వెళుతుండగా ప్రమాదావషత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడగా ఇంజన్‌కింద ఇరుక్కున డ్రైవర్ మల్లయ్య అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్యా, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య రాములమ్మ పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక పోటీలు

**యాచారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
జాతీయ యువజనోత్సవాలు 2023లో భాగంగా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం వారి ఆధ్వర్యంలో జానపద సంగీతం, జానపద నృత్యం, ఉపన్యాసం తదితర అంశాలలో పాల్గొనేందుకు ఈ నెల 3వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15-29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన రంగారెడ్డి జిల్లాకు చెందిన యువతీ యువకులు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయిలో జరిగే యువజనోత్సవాల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల కళాకారులు తమ బయోడేటాను జనవరి 2వ తేదీ లోపు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో అందజేయాలనా న్నారు.

## మహిళా సమాఖ్యతో సమగ్ర అభివృద్ధి
### -ఎమ్మెల్యే మంచిరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, పాల్గొన్న ఎంపిపి, జడ్పీటీసి, డిఆర్‌డివో పీడి

**యాచారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
మహిళలు ఆర్ధికంగా ఎదుగుతూ అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్‌లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రూ. 38.24 కోట్ల బ్యాంకు రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే ఆర్ధికంగా ఎదగాలని ఆయన సూచించారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను తీసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్ధికంగా ఎదగాలన్నారు. అనంతరం ఎంపిపి కొప్పు సుకన్య మాట్లాడుతూ మహిళా సమితి ద్వారా రుణాలు పొంది అభివృద్ధి చెందిన మహిళలందరినీ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు బయటకు రావాలంటే భయపడే రోజులు పోయాయని, స్వతంత్రంగా స్వశక్తితో బతకడం నేర్చుకున్నారని ఇలాంటివన్నీ శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో పీడీ ప్రభాకర్, ఏపీడి జంగారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు దేరంగు పద్మ, ఏపీఎం సతీష్, పిఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, సంతోష, బండిమీద కృష్ణ, కాలె సంతోష మల్లేష్, ఎంపీటీసీ బాబు, సీసీలు గణేష్, నరసింహ, రాజు, స్వరూప, డైరెక్టర్ స్వరూపా శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన సంద్రమయిన కైలాసపురి పత్రీజీ శక్తిస్థల్

- సామూహిక మౌన ధ్యానాలతో పత్రీజీకి నివాళులు
- 9వ రోజుకు చేరిన పత్రీజీ ధ్యాన మహాయాగం
- అందరు సత్యహరిశ్చంద్రులు కావాలి : స్వర్ణమాల పత్రీజీ
- పిరమిడ్ శక్తిని వినియోగించుకోవాలి : పత్రీజీ విడియో సందేశం
- ఆత్మ చైతన్యమే శాశ్వతమైనది : పరిమళ పత్రీజీ

**కడ్తాల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**
ఉన్నది ఒకే ఒక్క ధ్యానం అది ఆనాపానసతి(శ్వాస మీద ధ్యాస) అని, అత్యంత సరళమైన పద్ధతి ఈ ధ్యానాన్ని ఎవరైన, ఎక్కడైన, ఎప్పుడైన, ఎంతసేపైనా చేయవచ్చునని, దీనికి సంగీతం ఉంటే చాలని, ఎలాంటి రూల్స్, నిబంధనలు అవసరం లేదని పత్రీజీ సతీమణి గురుమాత స్వర్ణమాల పత్రీ అన్నారు. పత్రీజీ సంగీత ధ్యానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సోసైటీ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 రోజుల పాటు డిసెంబర్ 21 నుంచి 31 వరకు కడ్తాల్ మహేశ్వర పిరమిడ్‌లో చేపడుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం, మహిళా ధ్యాన మహాచక్రం-4 వేడుకలు గురువారం 9వ రోజుకు చేరుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హాజరై పత్రీజీ శక్తిస్థల్‌కు ధ్యానంతో నివాళులర్పిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రాత:కాల ధ్యానానికి వేల మంది పిరమిడ్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణమాల పత్రీ మాట్లాడుతూ 11 నెలలుగా ధ్యాన మహాచక్రం కోసం ధ్యానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారన్నారు. సత్యం చెప్పే వారికి భయం ఉండదని, పత్రీజీ ఎంతో ధైర్యంగా సత్యం బోధించేవారన్నారు. అందరు సత్య హరిశ్చంద్రులు అవ్వాలన్నారు. మనం ఎవరెమో మనం తెలుసుకోవడానికి ధ్యానం ఎంతో అవసరమని, సాత్వికమైన ధ్యాన పద్దతి శ్వాస మీద ధ్యాస అని అన్నారు. పత్రీజీ విడియో సందేశంలో పిరమిడ్‌ను అన్ని మతాల వారు ధ్యానాన్ని వినియోగించుకోవాలని, ఈ భూమి మీద పిరమిడ్ అత్యంత లౌకిక వస్తువు అన్నారు. పిరమిడ్ భూతద్దం వంటిదని, కాస్మిక్ ఎనర్జీని ఒక దగ్గరకు చేర్చి, మూడంతల శక్తిని ప్రసరింజ జేస్తుందన్నారు. ఈజిప్ట్ పిరమిడ్లు ధ్యానం కోసమే నిర్మించబడాయడని, పిరమిడ్ అద్భుత శక్తి వల్లనే రాజుల మృత దేహాలు చెక్కు చెదరకుండా ఇప్పటికి ఉన్నాయన్నారు. శరీరం మీద మోజు పోగొట్టుకొని ఆత్మ మీద మోజు రాబట్టుకోవాలన్నారు. కంటికి కనపడని సామ్రాజ్యం గురించి తెలుసుకోవడమే ఆధ్యాత్మికత అని అన్నారు. పరిమళ పత్రీ మాట్లాడుతూ శరీర చైతన్యం తాత్కాలికమైనదన్నారు. మన కుటుంబాలను మనమే ఎంచుకొని వచ్చామని, పై లోకాల్లో నుంచి భూమ్మిదికి వచ్చిన తర్వాత అన్ని మర్చిపోయి ఇక్కడ మాయలో పడిపోతామన్నారు. యాధృచ్చికంగా ఇక్కడ ఏదీ జరగదని, అన్ని ప్రణాళిక ప్రకారమే జరుగుతాయన్నారు. ఇతరులకు స్వేచ్ఛ ఇస్తేనే మనం స్వేచ్ఛ పొందుతామని, పీఎస్ఎస్ఎం అంటేనే స్వేచ్ఛ అని అన్నారు. అనంతరం విజయ్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ 2025 కైలాసపురిలో ఐదు లక్షల మందితో నిర్వహించే ప్రపంచ మహిలా ధ్యాన మహాసభలకు దేశ ప్రధాని, రాష్ట్ర పతులను ఆహ్వానించాలన్నదే పత్రీజీ సంకల్పమన్నారు. ఆ దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ధ్యానుల సౌకర్యార్థం కైలాసపురిలో నిర్మించిన ద్వారకా నివాస్ ఏసీ డార్మెంటరీలను ధ్యానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఎంసీ ద్వారానే ధ్యాన జగత్ సాధ్యమవుతుందన్నారు. విజయ భాస్కర్‌రెడ్డి కుమారుడు పీఎంసీ అభివృద్ధికి రూ.10లక్షల విరాళం, అన్నదానానికి ఒంగోలు సిద్ధా రాఘవ లక్ష్మి రూ.50వేలు విరాళం అందజేశారు. ఓషో రజనీష్ రచించిన సాధనా రహాస్యాలు, వజ్రచేధిక్, మెహర్ రఫి రచించిన ఆనందం మన చేతుల్లోనే, మూడేళ్ల పిల్లలకు ధ్యానం ఎలా నేర్పాలో బొమ్మలతో కూడిన పుస్తకాలను స్వర్ణమాల పత్రీ ఆవిష్కరించారు. ధ్యాన వేదికపై పలువురు కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, గీతాల పనలు అలరించాయి. నిర్వాహకులు పిరమిడ్ ఆవరణలో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించారు. కళాకారులు, కవులు, ఆధ్యాత్మిక వేత్తలను పిరమిడ్ నిర్వాహకులు సత్కరించి అభినందించారు. అధ్యాత్మిక గీతాలు, ధ్యాన గురువుల సందేశాలతో ధ్యాన సంబురాలు అంబరాన్నంటాయి. ధ్యాన ప్రియులు అయిన అనిత-నరేష్‌లు పిరమిడ్ మాస్టర్ కైలాసపురి వేధికపై కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహం చేసుకున్నారు. కార్యక్రమంలో పిరమిడ్ మెడిటేషన్ చానెల్ డైరెక్టర్ నవకాంత్, మారం శివప్రసాద్, మేనేజింగ్ ట్రస్టీ బాలకృష్ణ, కంచె రఘురాం, తటవర్తి వీర రాఘవరావు, రాయ జగపతి రాజు, కిషన్‌రెడ్డి, మారిసోలో, అంటోని మాధవి, పత్రీజీ కూతుళ్ల పరిణత పత్రీజీ, పరిమళ పత్రీజీ, ట్రస్ట్ సభ్యులు రాంబాబు, సాంబశివరావు, హన్మంత్‌రాజు, బాలకృష్ణ, నవకాంత్, జయశ్రీ శ్రీరామ్, గోపాల్, దామోదర్‌రెడ్డి, మాధవి, లక్ష్మి, జ్యోతి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



కరపత్రాలను అందిస్తున్న స్వర్ణమాల పత్రీ



కైలాసపురిలో వివాహం చేసుకుంటున్న అనిత-నరేష్

# తగ్గిన నేరాలు..

- -రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు తగ్గుముఖం
- -నేరస్తులు పట్టుకున్న పోలీసులకు సన్మానం
- -మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

**వికారాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**
గత యేడాదితో పోల్చితే ప్రస్తుత సంవత్సరం నేరాల సంఖ్య తగ్గిందని, 12.71 శాతం నేరాలు తగ్గాయని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇయర్ రౌండప్ లో భాగంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాలు పూర్తి చేయుటకు ధికారులు సిబ్బంది ప్రత్యేక కృషి చేశారని అభినంధించారు. అండర్ ఇన్వెస్టిగేషన్, ఎన్ఫోర్స్‌మెంట్, రోడ్ ప్రమాదాల కేసుల తగ్గింపు, ఆత్మహత్య కేసుల తగ్గింపు, సీసీటీవీ ల సంఖ్య పెంచడం వంటి ఐదు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరాల శాతాన్ని 12.71 శాతం తగ్గించామని వెల్లడించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు 2021 సంవత్సరంలో 1217 కేసులు నమోదు కాగా, 2022 సంవత్సరంలో 3523 కేసులు నమోదు కాగా 923 కేసులు పరిష్కరించామని వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు అదుపులో పెట్టుటకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కేసులు తగ్గించామని చెప్పారు. గత సంవత్సరంలో 344 అసాంఘిక కేసులు అదుపు చేయగా, ఈ సంవత్సరము 571 కేసులు అదుపు చేసి 66 శాతానికి తగ్గించడం విశేషమని ప్రశంసించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంవి యాక్ట్, లేజర్ గన్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటివి ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరిగిందన్నారు. ఈ పెట్టి కేసులు 7937 కేసులు నమోదు చేసి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేశామని అన్నారు. గత సంవత్సరంలో 423 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరము 297 కేసులకు తగ్గించుటకు విశేష కృషి చేసిన పోలీసు సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. మొత్తానికి 29.78 శాతానికి రోడ్డు ప్రమాదాలు తగ్గడం అభినంధనీయమన్నారు. మానసికంగా ప్రతి చిన్న విషయానికి సుదీర్ఘంగా ఆలోచించి, మనోవేదనకు గురై ఆత్మహత్యలే శరణ్యమని కొందరు చావుకు సిద్ధమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్యల నివారణ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు కళాజాత బృందంతో 139 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నేర నియంత్రణలో భాగంగా సీసీటీవీల సంఖ్య పెంచుటకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అనే విషయాన్ని ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గత సంవత్సరం 254 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ప్రస్తుత సంవత్సరం 1171 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలు నియంత్రించేందుకు కృషి చేశామని వెల్లడించారు. 2022 సంవత్సరంలో పలు నేరాలను అదుపు చేయడంలో 100 శాతం విజయం సాధించామని సంతోషం వ్యక్తం చేశారు. 2022 సంవత్సరములో క్రైమ్ శాతాన్ని 12.71 శాతానికి తగ్గించడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బంది, అధికారులకు ప్రత్యేక అభినంధనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.ఏ. రషీద్, డిఎస్పీలు సత్యనారాయణ, జి.శేఖర్‌గౌడ్, కరుణాసాగర్‌రెడ్డి, సిఐలు వెంకటేశం, దాసు, అప్పయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రావు, ప్రమీల పాల్గొన్నారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి

- -మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ధర్నా
- -నల్ల బ్యాడ్జీలతో సిపిఐ శ్రేణుల నిరసనలు
- -జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, నల్లబ్యాడ్జీలతో నిరసనలు, మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, పాల్గొన్న నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 29, ప్రభాతవార్త**
గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేసి నిరసనలు తెలిపారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపి ధర్నా చేయటం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగ గవర్నర్ వ్యవస్థ రద్దుకు సిపిఐ ఆందోళనలు, కలెక్టరేట్ల ముందు నిరసనలు, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. గవర్నర్ వ్యవస్థ అధికార పార్టీకి తొత్తుగా మారి ప్రజలకు జరగవలసిన న్యాయం జరగటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను చేజిక్కించుకునేందుకు మెజార్టీగ ఉన్న ప్రభుత్వాలను ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఈడి, సిబిఐలను రంగంలోకి దించి ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నట్లు విమర్శించారు. డిసెంబరు 29వ తేదీ దేశవ్యాప్తంగ డిఫరెంట్ ఫెడరలిజం డే (సమైఖ్య పరిరక్షణ దినోత్సవం) జరపాలని, గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేయటం జరుగుతుందని సాయిలుగౌడ్ పేర్కొన్నారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని కోరటం జరిగిందని సాయిలుగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ, జె.లక్ష్మి, టి.శంకర్, శంకర్‌రావు, హరినాదరావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జయచంద్ర, బిసిహక్కుల సాధన సమితి మంగళంపల్లి తిరుపతి, వి.బాలరాజు, ప్రమీల, మండలాల కార్యదర్శులు వి.వెంకటాచారి, టి.రాములుగౌడ్, ఎల్.ఈశ్వర్, డి.యాదగిరిగౌడ్, కృష్ణ, శ్రీనివాస్, బాచుపల్లి శ్రీనివాస్, రాములు, టి.జంగయ్య, మోతె రాజేశ్వరి, లక్ష్మణ్, స్వరూప, లత, భూమయ్య, బిక్షపతి, లక్ష్మినారాయణ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలంటూ వినతి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 29, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగ రెడ్డి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యుఎస్‌ను కూడ అమలు చేయాలని జిల్లాకు చెందిన రెడ్డి జెఏసి నాయకులు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు జిల్లాకు చెందిన పలువురు రెడ్డి జెఏసి నాయకులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాల్గొని జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రెడ్డి జెఏసి అధ్యక్షులు డాక్టర్ సారుగారి ఎల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ రెడ్డి జెఏసి అధ్యక్షులు కె.గోపాల్‌రెడ్డి, నాయకులు కె.కొండల్‌రెడ్డి, పైల మల్లారెడ్డి, సంజీవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బి.వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రెడ్డి జెఏసి నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన దృశ్యం

## మున్సిపల్‌ల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**కీసర, డిసెంబరు29, ప్రభాతవార్తః**
మున్సిపల్‌ల అభివృద్ధి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక నిధులను మంజూరు చేస్తున్నారని రాష్ట్ర కార్మిఖ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపల్‌లోని వివిద వార్డులలో సుమారు 72 లక్షలతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. 8వ వార్డులో అయోధ్యనగర్ కాలనీలో 5 లక్షలతో సీసీ రోడ్డు, అయోధ్య నగర్ కాలనీలో 15 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణం, 10 వార్డులో ఎస్సార్ నగర్ కాలనీలో 14.5 లక్షలతో సీసీ రోడ్డు, 11వ వార్డులో 10 లక్షలతో సాయిభవానీనగర్ కాలనీలో సీసీ రోడ్డు, మారుతినగర్ కాలనీలో 5 లక్షలతో సీసీ రోడ్డు, 13వ వార్డులో వివిఎస్ కాలనీలో 22.5 లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మున్సిపల్‌ల సర్వతోముఖాభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసి అధిక నిధులు కేటాయిస్తుందని ఆయన చెప్పారు. కాలనీల అభివృద్ధికి ప్రజలంతా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, కమీషనర్ స్వామి, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, డిఈ సుమతి, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, మంగళపురి వెంకటేష్, వసుపతి రమేష్‌గౌడ్, సంపన్‌బోలు స్వప్న హరిగౌడ్, మాదిరెడ్డి పావనిరెడ్డి, పాండాల అనురాధ యాదగిరిగౌడ్, మోర మౌనిక నరహరిరెడ్డి, రామారం శ్రీహరిగౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామారం కార్తీక్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు కందాడి చెన్నారెడ్డి, వహిదాబేగం, కీసరగుట్ట ట్రస్టుబోర్డు సభ్యులు దుర్గం సాయినాథ్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు కౌకుట్ల తిరుపతిరెడ్డి, నాయకులు ఖాజామియా, నాగాయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొత్త శ్రీనివాస్‌గౌడ్, పాండాల యాదగిరిగౌడ్, మోర నరహరిరెడ్డి, కిరణ్‌గుప్తా, ఓర్సు రాములు, బోడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడ మున్సిపల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ

## నజీబ్‌నగర్ రెవెన్యూలో యథేచ్ఛాగా అక్రమ నిర్మాణాలు

- -తాయిలాలకు తలొగ్గి మౌనం వహిస్తున్నా గ్రామ పంచాయతీ పాలకవర్గం
- -కనీసం ఫోన్ ఎత్తని సెక్రటరీ -గ్రామ కంఠంలో ఇళ్ళు నిర్మాణానికి పలు ఆంక్షలు
- -అక్రమనిర్మాణాలకు ఎందుకు లేవు -ఆయూర్వేదం యోగా శాల పేరుతో ఆకాశన్నంటుతున్న అక్రమ నిర్మాణం



నజీభ్‌నగర్ రెవెన్యూ సర్వే నెంబర్ 25లో నెస్‌టూ వెంచర్‌లో యథేచ్ఛాగా అక్రమంగా వెలుస్తున్న నిర్మాణం





నజీభ్‌నగర్ రెవెన్యూ సర్వేనెంబర్ 15లో సంజీవణి ప్రకృతి పేరుతో ఆకాశాన్నంటుతున్న అక్రమ నిర్మాణాలు

**మొయినాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని నజీభ్‌నగర్ గ్రామ రెవెన్యూలో యథేచ్ఛాగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. పలుమార్లు పిర్యాదులు చేసినా చర్యలు శున్యం, పంచాయతి అధికారులు తాయిళాలకు తలొగ్గి మౌనవ వహిస్తున్నారని ఆరోపిస్తున్న సాథనికులు, మండలంలోని నజీబ్‌నగర్ గ్రామ రెవెన్యూలో గల సర్వే నెం 15, సర్వే నెంబర్ 25 లోగల మేడి బావి దుబ్బ అనే భూమిలో నెస్2 అనే వెంచర్‌లో ఎదేచ్ఛాగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి, పర్యావరణానికి తూట్లు పోడుస్తు ఇష్టానుసారంగా వెంచర్ల పేర్లతో భోరుబావులు తోవి, నిఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపుడుతున్నారు. అక్రమ నిర్మాణాలకు గ్రామ పంచాయితీలు సర్పంచ్, సెక్రెటరి, వార్డు ముంబర్ల కనుసైగల్లో నడుస్తున్నాయని, చూసిచూడనట్లు ఉండడానికి నగదు ముట్టిందని ఆరోపణలు వినిపిస్తున్నాయని సాథనిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంఛర్‌లలో ఇష్టానుసారంగా వేల ఫీట్ల లోతుతో బోరుబావులు త్రోవి నీరు పడేంత వరకు ఆగకుండా రోజుల తరబడి త్రోవుతుంటే గ్రామంలో నివసాముంటున్న గ్రామస్థులకు కంటి మీద కునుకులేకుండా పోతుందని ఆరోపిస్తున్నారు. ఎన్నోమార్లు పిర్యాదు చేద్దామని సంబంధిత గ్రామ పంచాయతి కార్యాదర్శికి ఎన్నిమార్లు ఫోన్‌చేసినా కనీసం ఫోన్ ఎత్తరు తిరిగి ఫోన్‌చేయరని ఆరోపిస్తున్నారు, కచ్చితంగా గ్రామ పంచాయతి వారి కనుసైగల్లోనే ఈ నిర్మాణాలు జరుగుతాయని, తాయిళాలతో చేతులు తడిపితే చాలు ఎలాంటి నిర్మాణాలు జరిగిన స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే గ్రామంలో సర్వే నెంబర్ 15లో సంజీవణి ప్రకృతి, ఆశ్రమం, యోగా పేరుతో ఉన్న సంస్థలో ఇష్టానుసారంగా ఆకాశాన్ని తాకేట్టుగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నా, గ్రామ పంచాయతి అధికారుల తీరు మాత్రం ఎమాత్రం సంబందం లేకుండా ఉండడమేంటని అంటున్నారు. పర్యావరణాన్ని తుంగలో తొక్కి, నిత్యం రాత్రి, పగలు తేడాలేకుండా వేగంగా మట్టి టిప్పర్‌లారీలు తీరుగుతున్నాయని చుట్టు పక్కల గ్రామాల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అంటున్నారు. స్థానిక పంచాయతి అధికారులు కాకుండా వారి పై ఉండే అధికారులైనా చోరవతీసుకోని ఈ అక్రమ నిర్మాణాలను అపాలని, గ్రామాల్లో ఉండే మనుషులకు రాత్రి పగలు తేడా లేకుండా శబ్దకాలుష్యాం నుండి రక్షించాలని మొరపెడుతున్నారు.

## ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న మండల నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఊరడి రాములు, ఉపాధ్యక్షుడిగా కావలి రాములు, కార్యదర్శిగా ఉగ్గి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా తోకల యాదయ్య, కోశాధికారిగా యాదయ్యలతో పాటు మరో 16మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అలాగె యువజన విభాగం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉగ్గి అంజయ్య, ఉపాధ్యక్షుడిగా ఊరడి నరేష్, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, కార్యదర్శిగా యాదయ్య, కోశాధికారిగా తోకల యాదయ్యలతో పాటు మరో 25మందిని కార్యవర్గ సభ్యులుగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కమిటీ మండల కన్వీనర్ మల్లేష్, కో కన్వీనర్ బాల్‌రాజు, నర్సింహులు, నరేందర్ పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ



అభివృద్ధి పనులుకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి డిసెంబర్29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపన చేశారు. నూతనంగా 10లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మహిళ సంఘం భవనానికి,మన ఊరు బండి కార్యక్రమంలో భాగంగా 17లక్షల రూపాయలతో హైస్కూల్ డైనింగ్ హల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల అభివృద్ధి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,ఉప సర్పంచ్ అజీజ్,ఎంపిటిసి అంబాజీ,పిఆర్ డిప్యూటీ తిరుపతి రెడ్డి ,కార్యదర్శి శరత్,ఎఈఈలు విద్యాసాగర్ ,రవి తేజ,వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,శ్రీరాములు,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,విష్ణువర్ధన్ యాదవ్,హెచ్ఎం జగదీష్,ఎస్ఎంసి చైర్మన్ కృష్ణయ్య,సిసి లక్ష్మయ్య,నాయకులు పెంటయ్య గౌడ్,జంగయ్య,అంజిరెడ్డి,రాజు,దస్తగిరి,రాఘవేందర్,శేఖర్,రాజు,పరందములు,ఉపాధ్యాయులు మహిళ సంఘం సభ్యులు కారోబార్ రవి, చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు వేగవంతం చేయాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త):** మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉపాధి హామీ నర్సరీలలో పనులు వేగవంతం చేయాలని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు, చౌదరిగూడ తదితర గ్రామాల్లో ఆయన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయాలని అన్నారు. నర్సరీలలో మట్టి ప్యాకెట్లు నింపే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత టెక్నికల్ అసిస్టేంట్లు, పంచాయితీ కార్యదర్శులు నర్సరీలను సందర్శించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టేంట్లు, ఫీల్డ్ అసిస్టేంట్లు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల సాయం

**తలకొండపల్లి డిసెంబర్29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 50 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన బరకం భాషమ్మ ఇంటి నిర్మాణానికి సిమెంట్,ఇటుక,డేస్ట్,తదితర సామాగ్రిన్ని అందజేశారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులకు ఉప్పల వెంకటేష్ దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లికేడి అంబాజీ,ఉప సర్పంచ్ అజీజ్,నాయకులు వడ్డే రాజు,పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి డిసెంబర్29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన సభావాట్ కవిత భర్త రాములు కుమారుడు సభవటు ఆదిత్య మరణించారు.అదే విధంగా వంగూరి యాదమ్మ కూడా అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఉప్పల ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి 3వేల చొప్పున మొత్తం 6వేల రూపాయలను అందజేశారు.అదే విధంగా సర్పంచ్ దాసరి కిష్టమ్మ ఒక్కొక్కరికి రూ.1000 అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య,కడారి పర్వతాలు ,జక్కు శ్రీనివాస్ రెడ్డి కాలూరి నరసింహ,దరువుల జంగయ్య,బత్తుల మదర్ గౌడ్,కొప్పు మల్లేష్,మృతుల కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జంగ బాలమ్మకు ప్రముఖుల నివాళి

**నందిగామ డిసెంబర్29,ప్రభాతవార్త :** నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు మాతృమూర్తి జంగ బాలమ్మ (100) మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పరామర్శించిన వారిలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లెల రాంరెడ్డి,ఎంపిటిసి కొమ్ము కృష్ణ,మాజీ సర్పంచ్‌లు ఎనుగు జనార్ధన్ రెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,దంగు శ్రీనివాస్ యాదవ్,మోర ప్రభాకర్ రెడ్డి,నవీన్ గౌడ్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



జంగోని గూడలో మృతి చెందిన బాలమ్మ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్

# అధిష్టానం ఆదేశాల మేరకు అందలమెక్కిస్తే ...

**-మమ్మల్నే అణగదొక్కుతున్న చైర్మన్**
**-దొంగకు తాళాలిస్తారా అని మమ్మల్ని నిలదీస్తున్న ప్రజలు**
**-మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ల ఆరోపణ**



మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు

**మేడ్చల్, డిసెంబర్ 29. ప్రభాతవార్త :** దొంగ చేతికి తాళాలిస్తే దొంగే దొంగదొంగ అన్నట్లుగా మేడ్చల్ చైర్మన్, ఆమె భర్త వైఖరి ఉందని మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆరోపించారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని కౌన్సిలర్లపై చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి ఆరోపించిన విషయాలపై మున్సిపల్‌కు కౌన్సిలర్లు పట్టణంలోని జంగ లక్ష్మయ్య కళ్యాణ మండలంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ చైర్మన్ అవినీతిని ఎండగడితే సతమతమైన ఆమె ఏమి చేయాలో తోచక కౌన్సిలర్లు అందరిపైనా చిత్రమైన ఆలోపనలు చేయడం విచిత్రంగా ఉందని, అవినీతి మయంగా మేడ్చల్‌ను మార్చిన చైర్మన్ ఆమె కుటుంబ అవినీతి విషయమేంటో మేడ్చల్ మొత్తానికి తెలుసని అన్నారు. కౌన్సిలర్లందరిని మూకుమ్మడిగా అవినీతిపరులని ఆరోపిస్తున్న చైర్మన్ తనను ప్రజలు ఎన్నుకున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఆమె ఒకే ఒక వార్డుకు కౌన్సిలర్ మాత్రమేనని, ఆమెను చైర్మన్‌గా చేసిన ఘనత కేవలం కౌన్సిలర్లందరనే విషయాన్ని మరిచి మాట్లాడుతున్నారన్నారు. తాము అడిగిన అంశాలకు సమాదానాలు చెప్పకుండ గ్రామ సభ ఏర్పాటు చేసి బహిర్గతం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, బహిరంగ సభ ఏర్పాటు చేస్తే అందరి ముందు ఆమె తప్పులను చెప్పడానికి ఆదారాలతో సహ తాము సిద్దంగా ఉన్నామని దమ్ముంటే ఏర్పాటు చేయాలని సవాల్ విసిరారు. తాము మేడ్చల్ అభివృద్ధికి, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు గాను నాయకులుగా ఉన్నామని, తాము డబ్బులు సంపాదించుకోవడానికి రాజకీయంలోకి రాలేదని, కేవలం తాము డబ్బే సంపాదంచుకోవాలంటే బొలెడన్ని మార్గాలున్నాయని, వాటి అన్నింటిని విడిచిపెట్టి ప్రజా సేవకే అంకితమయ్యామని వారు అన్నారు. చైర్మన్‌గా ఆమెకు తాము మద్దతు ఇచ్చిన రెండు రోజులకే ప్రజలు తమరిని దొంగచేతికే తాళం ఇస్తారా అని నిలదీసిన విషయం అందరికి తెలుసు అన్నారు. హరితహారంలో, డిజిల్ విషయంలో, ఇతర అభివృద్ధి విషయాల్లో కోట్లాది రూపాయలు తారుమారు అయ్యాయని వాటికి సరైన లెక్కలు చూపాలని తాము డిమాండ్ చేస్తే, అర్థం కాని వాదోపవాదాలు చేస్తూ అందరిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఏది ఏమైన నిజం ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, మేము ఆరోపించిన విషయాలపై ఆదారాలు ఉన్నాయని, వీటిపై చర్చకు ఎప్పుడైనా సిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు దేవ, స్వామి యాదవ్, హరికృష్ణ, గణేష్, సాయికుమార్, మణికంఠ, నాయకులు రవీందర్‌రెడ్డి, సందీప్‌గౌడ్, నరేందర్, శ్రవణ్ కుమార్, నాగరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో సమగ్ర కులగణను చేయాలి

**-కేంద్ర ప్రభుత్వానికి బీసీ సంఘం నాయకుల డిమాండ్**

**కొడంగల్,డిసెంబర్ 29ప్రభాతవార్త**
జనగరణలో సమగ్ర కులగణన చేపట్టాలని బీసీ సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ఐబీ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ... దేశంలో కుల జనగణన చేయాలన్నారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా దేశంలో బీసీ జనాభాలో ఎటువంటి అభివృద్ధి జరుగలేదని,బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్రం రాకముందు బీసీలకు గత బ్రిటీష్ పాలకులు రిజర్వేషన్‌లు కల్పించిన సంగతి మర్చిపోయారని,స్వాతంత్రం వచ్చిన అనంతరం బీసీలకు ఎలాంటి సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంబించకపవడం దురదృష్టకరమన్నారు.54శాతం ఉన్న బీసీ జనాభాకి వరి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించయడంలో నాటి నుంచి నేటి వరకు కేంద్రంలో పాలకులు నిర్లక్ష్యం వహించడం విచారకరమన్నారు.కేంద్ర ప్రభుత్వంలో కనీసం బీసీలకు ఒక మంత్రిత్వ శాఖ లేకపోవడం ఎన్నో రోజులుగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కావాలని డిమాండ్ చేస్తున్న కేంద్రం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుండడం శోచనీయమన్నారు.కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు చేస్తున్న అన్యాయంపై గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సమావేశంలో బీసీ విద్యార్ధి సంఘం తాలూకా అద్యక్షులు భీంరాజ్,కొడంగల్ తాలూకా జాతయ బీసీ సంఘం అద్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్,కేశవులు,కె.వెంకటేశ్వర్లు,మద్దూర్ మండల టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ సర్పంచ్ వంచర్ల గోపాల్ ముదిరాజ్,నెల్లి రాములు, తలారీ రాములు,టీడీపీ నాయకులు పోలేపల్లి వెంకటయ్య యాదవ్, శాంతికుమార్,తలారీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ నాయకులు కేశవులు

# మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం



కొడంగల్ చౌరస్తాలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు



పూడూరు మండలం మన్నెగూడలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తునన్న గౌడ సంఘం నాయకులు

**కొడంగల్,డిసెంబర్ 29ప్రభాతవార్త**
రాష్ట్ర అబ్కారీ,పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కొడంగల్ గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.గురువారం ఉదయం హైద్రాబాద్ నుంచి కర్నాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో నిర్వహిస్తున్న గౌడ సభకు కొడంగల్ మీదుగా రోడ్డు మార్గాన వెళ్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కొడంగల్ ప్రధాన చౌరస్తాలో కొద్దిసేపు ఆగారు.ఈ సందర్బంగా సాథనిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గౌడ సంఘం నాయకులతో మాట్లాడారు.ఈ సందర్భంగా గౌడ సంఘం తాలూకా నాయకులు రుద్రారం వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్,మల్కయ్యగౌడ్,ప్రభాకర్‌గౌడ్,అంగడిరైచూర్ అశోక్‌గౌడ్ గంట వెంకటయ్యగౌడ్,రాజుగౌడ్ తదితరులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సనా ్మనించారు.అనంతరం గౌడ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వారు వినతిపత్రం అందజేశారు.సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి రోడ్డు మార్గాన గుల్బర్గాకు తరలివెళ్ళారు.కార్యక్రమంలో నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ తదితర మండలాలకు చెందిన గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పూడూరు మండలంలో**

**పూడూరు. డిసెంబర్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆబ్కారిశాక మంత్రి శ్రీనికాస్ గౌడ్‌ని గురువారం వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో మండల గౌడ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. మంత్రి కర్నాటకలోని గుల్బర్గా జిల్లా ప్రాంతంలో జరుగుతున్న గౌడసంఘం సమావేశానికి బయలుదేరుతుండగా మార్గమధ్యంలో ఉన్న మన్నెగూడ చౌరస్తాలో ఆయన కాన్వాయ్‌ని ఆపి సన్మానించారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర తొలి విద్యా మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నాగేందర్ గౌడ్,జిల్లా గౌడసంఘం అద్యక్షులు శ్రీనివాస్‌గౌడ్,మండల గౌడసంఘం అద్యక్షుడు రాజేందర్‌గౌడ్, మన్నెగూడ సర్పంచ్ వినోద్‌గౌడ్, నాయకులు, దయానంద్‌గౌడ్, శేఖర్‌గౌడ్, సధానందంగౌడ్, అనంతరాములుగౌడ్, రాజ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## సహకారాన్ని అందిస్తా : డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి



పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో మృతుడు విఠలాచారి కుటుంబాన్ని ఓదారుస్తున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి తదితరులు

**పూడూరు. డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు తనవంతు సహకారాన్ని అందిస్తానని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో గత వారం రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందిన విఠలాచారి కుటుంబాన్ని, అనారోగ్యంతో హైద్రాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచన్‌పల్లి గ్రామానికి చెందిన సంధ్య కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు బిఎంఆర్ ట్రస్టు తరపున ఆర్థికసాహాయం అందజేసిన అనంతరం డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ అనారోగ్యంతో మృతి చెందిన విఠలాచారి పిల్లల చదువులకోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు గ్రామంలోని పాత పిఎసిఎస్ భవనం స్థానంలో రైతుల సౌకర్యార్థం కొత్త భవనం నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన దృష్టికి తేగా అంగీకరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివభాస్కర్‌రెడ్డి,శ్రీశైలంగౌడ్, తిర్మల్‌రెడ్డి,రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్లను ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సొసైటీ చైర్మెన్

**శంకర్‌పల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం -2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం సొసైటి కార్యాలయంలో సొసైటి చైర్మెన్ బద్ధం శశిదర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం డైరెక్టర్లకు క్యాలెండర్లను అందజేశారు. ఈకార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మెన్ ధర్మన్నగారి సంజీవరెడ్డి, డైరెక్టర్లు మహేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘట్‌కేసర్ యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో యాదవసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పట్టణంలోని కుమ్మరిబస్తీలో ఉన్న యాదవ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, స్థల దాత ఎస్‌బి రాజా భాగ్యలక్ష్మిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన నాయకులు, సభ్యులు రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవులు ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని వారు అన్నారు. అందరి సహకారంతో ఇక్కడ యాదవ సంఘ భవనాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. యాదవుల స్మశానవాటిక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా అతిధులు, నాయకులను నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. 2023 క్యాలెండర్లను అందరికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌యాదవ్, చింతలకుంట ఈశ్వరమ్మ, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల రామకృష్ణ, సహకార సంఘం డైరక్టర్ గోపు బాల్‌రాజ్‌యాదవ్, యాదవ సంఘం ప్రధానకార్యదర్శి అంకం సురేశ్ యాదవ్, సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ సాయం

**తలకొండపల్లి డిసెంబర్29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన ఎండి మహబూబ్‌కి కిడినన సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు.విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి,రాఘవేందర్ రెడ్డి, హాస్పిటల్ ఖర్చుల కోసం 5వేల రూపాయలను బాధిత కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణయ్య,సలీం,శ్రీనివాస్ రెడ్డి,గౌస్,మహేష్, ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లను పర్యవేక్షించిన చైర్మన్



పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని రంగనాథ స్వామి ఆలయం వద్ద మట్టిపనులు చేయిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి సహిత శ్రీలక్ష్మిపద్మావతి గోదాదేవి వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి రెండో తేదిన ముక్కోటి ఏకాదశి సందర్భంగా జరిగే పూజోత్సవ వేడుకలకు విచ్చేసే భక్తులకు ఏర్పాట్లను గురువారం చైర్మన్ పరిశీలించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకునే అవకాశముండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయం వద్ద వాహనాల పార్కింగ్, ఆలయానికి రంగులు వేయించడం, బారికేడ్ల ఏర్పాటు, బయోటాయిలెట్లు, మంచినీటి వసతి వంటి సదుపాయాల కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. ఆలయం ప్రధాన ద్వారం ముందు మట్టి పోయించి చదునుచేయించే పనులను చైర్మన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ ఎ. సురేశ్, ఆలయ కమిటీ చైర్మన్ పోగులగోని రాజేశ్ గౌడ్, ఆలయ కమిటీ డైరక్టర్‌లు నిర్మలచంద్రారెడ్డి, నరేందర్ ముదిరాజ్, రవీందర్, అయోధ్య, సగ్గ వెంకటేశ్, పుట్ట బిక్షపతి గుప్త, నర్రీ కాశయ్య వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యపట్ల ఆసక్తి పెంచటానికి బోధనోపకరణలు ఎంతగానో ఉపయోగం



బోధనోపకరణలను పరిశీలిస్తున్న డీఈవో, ఎంపీపీ, ఎంపీడీవో, ఎంఈవోలు

**షాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** చదువుపట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచడానికి బోధనోపకరణములు ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా వినూత్నమైన అంశాలతో ప్రాజెక్టులు తయారు చేయాలని డీఈవో సుశీందర్‌రావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని హోలీ స్పిరిట్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధన, అభ్యసన సామాగ్రి(టిఎల్ఎం) ప్రదర్శనను ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎంఈవో శంకర్‌రాథోడ్‌లతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల్లో నైపుణ్యాలను సాధించుకోవడానికి ఈ తరహా బోధన సులభంగా జరగడానికి ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి పిల్లల స్థాయికి తగిన విధంగా ఎస్ఎల్ఎన్ అనుగుణంగా తయారు చేసిన టీఎల్ఎం పాఠశాలలో విరివిగా వినియోగించి, సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణ అభ్యసం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మంచి ప్రతిభకనబర్చిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఝాన్సీ, శ్రీనివాస్, విజయలక్ష్మి, జంగయ్య, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సుదర్శన్, సుశీల, యాదయ్య, కృష్ణ, సీఆర్పీలు, హోలి స్పిరిట్ పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తా



సర్పంచ్ నర్సింహ్మారెడ్డిని సన్మానిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్

**శంకర్‌పల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ప్రొద్దటూర్ సర్పంచ్ ఏనుగు నర్సింహ్మారెడ్డి తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సీ మోకిలా శాఖ బ్యాంక్ మేనేజర్ కార్తీక్ ప్రొద్దటూర్ సర్పంచ్ ఏనుగు నర్సింహ్మారెడ్డిని పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి ఏనుగు నర్సింహ్మారెడ్డి చేస్తున్న కృషిని చూసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో మౌలిక సధుపాయాల కల్పనకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీధి దీపాలు, మురుగు కాల్వలు, మంచినీటి సౌకర్యం తదితర వాటిని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దటూర్ గ్రామం నుంచి హైదరాబాద్ ప్రధాన రోడ్డు వరకు సుమారు 3కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు పనులు పూర్తి కావచ్చాయన్నారు. ప్రభుత్వం, దాతల సహకారంతో రోడ్డును నిర్మించడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## విద్యుత్‌షాక్ తగిలిన బాలుడుని పరామర్శించిన ఎమ్మెల్యే

**బొంరాస్‌పేట్,డిసెంబర్29,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండల పరిధిలోని గట్యానాయక్ తాండ గ్రామపంచాయతీ అనుబంధ తాండ దరికిందితాండలో విద్యుత్‌షాక్ తగిలిన బాలుడిని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరికింది తాండలో తుల్జాభవాని పూజలు నిర్వహిస్తున్న సమయంలో బాలుడు తనీష్ పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విద్యుత్‌షాక్ తగలడంతో హైదరాబాద్‌లోని నాలనగర్‌లో ఉన్న ప్రీమియర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని గురువారం ఎమ్మెల్యే అక్కడికి వెళ్ళి పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించి బాలుడు త్వరగా కొలుకునే విధంగా చూడాలని వైద్యులను వారు కోరాడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో దేశ్యానాయక్,సర్పంచ్ నర్సింహనాయక్,ఉపసర్పంచ్ అంబిబాయి,కిషన్‌నాయక్,బాలుడి కుటుంబసభ్యులు ఉన్నారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలంటు కలెక్టరేట్ ఎదుట ధర్నా

**పాల్గొన్న మొయినాబాద్ సీపిఐ మండల కార్యాదర్శి శ్రీనివాస్**

**మొయినాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవవార్త :** గౌర్నర్ వ్యవస్థను రద్దుచేయాలంటు సిపిఐ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ దర్న నిర్వహించారు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యాక్రమంలో మొయినాబాద్ మండల సీపిఐ నాయకులు పెద్ద ఎత్తున గౌర్నర్ వ్యవస్థ రద్దుకు మద్దతుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యాక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం చేవెళ్ల నియోఓజకవర్గం ఇన్చార్జ్ కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, మొయినాబాద్ మండల కార్యాదర్శి కె.శ్రీనివాస్, శంకర్‌పల్లి మండల కార్యాదర్శి పి.సుదీర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం చేవెళన్ల మండల కార్యదర్శి ద్వంసం మల్లేష్ పాల్గొన్నారు,



## పనులను పరిశీలించిన చైర్మన్ ముకుంద అశోక్ కుమార్



**పరిగి డిసెంబర్29,ప్రభాతవార్త :**
పరిగి పురపాలక సంఘం పరిధిలోని 4వ.వార్డులో మంచినీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో మరమ్మతులు చేపట్టారు.గురువారం మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మరమ్మతు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పట్టణ ప్రజలకు అందరికి అందుబాటులో ఎల్లప్పుడూ ఉంటామని ఎలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీంద్ర,నాగేశ్వర్,పురపాలక మేనేజర్ నరేష్ కుమార్,సంపత్ కుమార్,ఆయా కాలనీవాసులు, పురపాలక కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు మరింత మెరుగవుతారు

**- జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రావణ్‌రెడ్డి**



విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనను పరిశీలిస్తున్న జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, డిసెంబర్ 29, (ప్రభాతవార్త) :**
విద్యార్థులకు బోధనతో పాటు సాంకేతిక పరిజ్ఞానంతో బోధన చేస్తే వారు మరింత మెరుగవుతారని, ఇలాంటి టీఎల్ఎం ప్రదర్శన కార్యక్రమాలతో విద్యార్థుల్లోని ప్రతిభ బయటకు వస్తుందని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ ప్రతిభను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన టీఎల్ఎం ప్రదర్శనలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... విద్యార్థులో అంతులేని ప్రతిభ ఉంటుందని, అది సరియైన దిశలో ఉపయోగించుకుంటే దేశానికి ఎంతో పేరు ప్రఖ్యతులు తీసుకువస్తారని ఆమె అన్నారు. విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులపై ఉంటుందని అన్నారు. విద్యార్థులు మంచి దారిలో వెళుతున్నారా.. చెడు దారిలో వెళుతున్నారా అన్న విషయం ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారికి సరియైన మార్గన్ని సూచించాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు బోధన మరింత సులభంగా అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి.సుశీంద్రరావు, ఎంఈఓ మనోహార్ ఎంఎన్ఓ గోపాల్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, సర్పంచు వెంకట్‌రెడ్డి, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ కేశంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రసూల్, వెంకటయ్య, ఇలీయాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**-సమస్యల పరిష్కారానికి కృషి : గుర్రం చెన్నకేశవరెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న గుర్రం చెన్నకేశవరెడ్డి

**కుల్కచర్ల డిసెంబర్ 29,ప్రభాతవార్త :**
ఉపాధ్యాయుల ప్రదాన సమస్య అయిన సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని గుర్రం చెన్నకేశవరెడ్డి అన్నారు.హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా టిఎస్ పిఆర్‌టియు ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు ముజాహిద్‌పూర్(ఆదర్శ పాఠశాల),పుట్టపహడ్,ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అతి త్వరలోనే బదిలీలు,ప్రమోషన్లు వచ్చేలా కృషి చేస్తానని సిపిఎస్ రద్దు చేసే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తెస్తానని తెలిపారు.నిత్యం అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు చంద్రశేఖర్,ప్రదాన కార్యదర్శి అమర్నాథ్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పరందాములు,రాష్ట్ర కార్యదర్శి నర్సిములు,పత్రికా సంపాదకుడు కృష్ణారెడ్డి,శేరి లింగంపల్లి మండల అధ్యక్షుడు హనుమాన్,కుల్కచర్ల మండల అధ్యక్షుడు వెంకటయ్య,ప్రదాన కార్యదర్శి బస్వరాజ్ మరియు గౌరవ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి,మహేశ్వర్‌రెడ్డి,బాల్య,శేఖర్,సుధీర్,ప్రాథమిక సభ్యులు, మండల రాష్ట్ర భాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తనవంతు కృషి

**-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**

**యాలాల డిసెంబరు 29,ప్రభాతవార్త :**
తెలంగాణ సర్కార్ హాయంలో చదువులకు పెద్దపీత వేస్తోందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.యాలాల మండల కేంద్రంలో 1కోటి 54 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించేందుకు తెలంగాణ సర్కార్ రాష్ట్రంలోకోట్ల రూపాయాల నిధులు వెచ్చించి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు.కెజి టు పిజి ఉచిత విద్యను అందించేందుకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని,అందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే రాష్ట్రంలోని ఓ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.విద్యాభివృద్ధికి తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మండల కేంద్రంలో రూ.22 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన రైతు వేధికను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా, అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కస్తూర్బా గాంధీ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

# చరిత్ర ఘనం సదుపాయాలు శూన్యం

- పాంబండ ఆలయంలో సదుపాయాల లేమి
- అసంపూర్ణంగా ఆఫీస్ భవనం
- రెండేళ్లుగా పూర్తికాని మరుగుదొడ్లు..



పూర్తికాని మరుగుదొడ్లు



అసంపూర్తిగా ఆలయ ఆఫీస్ భవనం

**కుల్కచర్ల డిసెంబర్ 29,ప్రభాతవార :**
పాంబండ ఆలయం వికారాబాద్ జిల్లాలోనే పేరెన్నికగన్న రామలింగేశ్వర ఆలయం.ప్రతినిత్యం భక్తులతో అలరారే దైవ సంస్థానం.పాండవులు వనవాసంలో ఉండగా ఈ ప్రదేశంలో విడిది చేసి దైవారాధనకై శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించారని అందుకే ఆలయానికి శ్రీ రామలింగేశ్వర దేవాలయంగా ప్రసిద్ధి గాంచింది.ఏకశిలగా ఉన్న పర్వతంపై ఇప్పటికీ సైన్సులకు అందని విధంగా గుండాన్ని కొలుస్తారుభూమి చాయలు కూడా కనిపించని కొండపై జీవనదిలా ఉండే గుండం ఉండటంరామలింగేశ్వర ఆలయ మహిమగా భక్తుల విశ్వాసం.మహిమాన్విత్వం ఘన చరిత్ర కలిగిన దేవాలయానికి కనీస సదుపాయాలు కల్పించడం పాలకవర్గం విస్మరించింది.పాలకులు మారుతున్నారు పాలకవర్గం మారుతుంది కాని కాని ఆలయ అభివృద్ధి మాత్రం ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉంది.ఎక్కడా లేని విదంగా ఆలయంలో 2సార్లు ఘనమైన ఉత్సవాలు నిర్వహిస్తారు.ఆ సమయంలో వివిద జిల్లాలు,రాష్ట్రాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో హాజరై పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**50 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉండి మరుగుదొడ్లు లేని ఆలయంగా గుర్తింపు**

పాంబండ రామలింగేశ్వర ఆలయ విశిష్టత,మహిమ,భక్తుల తాకిడి గుర్తించి ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం చేసుకుంది.అప్పటినుండి ఇప్పటివరకు భక్తుల కనీస అవసరాలైన మరుగుదొడ్లు లేకపోవడం విచారకరం.ప్రతి సంవత్సరం రెండు సార్లు జరిగే శ్రావణమాసం చిన్న జాతర, ఉగాది 15 రోజులపాటు నిర్వహించే పెద్ద.జాతర ఉత్సవాలకు కుల్కచర్ల మండల నలుమూలల నుండే కాకుండా ప్రక్క జిల్లాలు.రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు స్వామి దర్శనార్థ వస్తారు.వారు మరుగుదొడ్లకై కొండ దిగి పోవాల్సిన అవసరం ఉంటుంది.దీంతో మహిళలు,చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం గుర్తించిన పాలకవర్గం ఆలయ సమీపంలో మరుగుదొడ్లు కట్టడానికి పూనుకుని 2 సంవత్సరాల క్రితం స్లాబు లెవల్ వరకు నిర్మించి నిధుల లేమి అని చేతులు దులుపుకున్నారు.దుర్వాసనతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కుంటూ ఉంటే శాఖాదికారులకు కనువిప్పు కలగడం లేదు.మాత్రం షరా మామూలే.

**అసంపూర్తిగా ఆలయ ఆఫీస్ భవనం**

2 సంవత్సరాల క్రితం ఆఫీస్ భవనం కోసం 2లక్షల రూపాయలు వెచ్చించి ఆలయ గర్భగుడి ప్రక్కనే పిల్లర్స్ తీసి ప్రారంభించారు.నిధులు మంజూరు కావడం లేదని పని ఆపేశారు.ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డిల సహకారంతో కళ్యాణ మండపం,మరికొన్ని అభివృద్ది పనులు ప్రారంభమై కొనసాగుతున్నాయి.నిత్యం వందలాదిగా తరలివచ్చే భక్తుల నిత్యవసారాలు తీర్చడంలో మాత్రం ప్రభుత్వంతో పాటు,పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం భక్తులకు ఆగ్రహానికి గురి చేస్తోంది.

**పరిసరాల్లోనే చెత్తాచెదారం**

తిరుపతి సన్నిదాన పూజారులు కూడా ఏకశిల పర్వతంగా పిలువబడే పాంబండ రామలింగేశ్వర ఆలయం చెత్తా చెదారంతో నిండి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తోంది.మానవుల కల్పవృక్షంగా కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పాంబండ ఆలయ పరిసరాలు కళా విహీనంగా మారాయి.ప్రదానాలయం,అమ్మవారి ఆలయపరిసరాలు భక్తులు వదిలేసిన వ్యర్థాలు ఆలయం చుట్టూనే ఉంటున్నాయి.నిత్యం ఎంతోమంది ప్రజలు,అదికారులు,నాయకులు ఆలయ దర్శనానికి వస్తారు.పాలకవర్గం ఈ విషయమై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**ఆలయ ఆదాయాన్ని వాడుకునే వీలు లేదు**
**: ఆలయ పూజారి పాండుశర్మ**

ఆలయ పరిసరాల్లో మరుగుదొడ్లు లేకపోవడం భక్తులకు అసౌకర్యం కలుగుతున్న మాట వాస్తవమే.చాలా మంది భక్తులు ఈ విషయమై పలుమార్లు మమ్మల్ని అడగడం జరిగింది.ఇంతకు ముందే నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు పూర్తి చేయడానికి ఆలయానికి వచ్చే నిధులు వాడుకోవడానికి వీలులేదు. ప్రభుత్వ సహకారంతోనే పనులు పూర్తికావాల్సిన అవసరం ఉంది.

**15 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం**
**: ఆలయ చైర్మన్ రాములు,బండవెల్కిచర్ల**

ఆలయ పరిసరాల్లో కనీస అవసరాలైన మరుగుదొడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,ఎంపిపి సత్య హరిశ్చందర్‌కు సమస్యను వివరించాం.వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే మరుగుదొడ్లు పూర్తి చేయడానికి సహకారం అందిస్తామని తెలిపారు.15 రోజుల్లోగా పనులు ప్రారంబించి భక్తులు వాడుకునేలా చర్యలు తీసుకుంటాం.ఆలయ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూనే ఉంటాం.



ఆలయ పరిసరాల్లోనే చెత్తా చెదారం.

# యాలాల మండలంలో అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు


**-పాల్గొన్న 17 వందల మంది విద్యార్థినీ విద్యార్థులు**
**-విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి**
**-ఎమ్మెల్యే పైలెట్ రహిత్‌రెడ్డి**



క్రీడా సమ్మేళనాన్ని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పైలెట్,ఎంపిపిలు

**యాలాల డిసెంబరు 29,ప్రభాతవార్త :**
యాలాల మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడా సమ్మేళన కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది.యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో ఈ క్రీడా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. గురు వారం నుంచి మూడు రోజుల పాటు జరిగేఈ ఆటల పోటీల్లో పాల్గొనేందుకు మండలంలోని 35 గ్రామాల పాఠశాలల నుంచి విద్యార్థినీ,విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో భారిగా తరలి వచ్చారు.మండలంలోని చెన్నారం,అగ్గనూర్ పాఠశాలల విద్యార్థులు మినహా మిగితా అన్ని పాఠశాలల నుంచి సుమారు 17 వందల మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.మండల స్థాయి క్రీడల నిర్వహణను ఎంపిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు అన్ని వసతులను కల్పించారు.క్రీడల నిర్వాహణకు 19 కమిటీలను ఏర్పాటు చేసి మైదానంలో టెంట్లు,మంచినీటితో పాటు అందరికీ భోజన సౌకర్యం కల్పించారు.పాల్గొనే విద్యార్థులతో పాటుక్రీడలను తిలకించేందుకు వచ్చిన వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగింది.ఆటల పోటీల్లో పాల్గొనే పిల్లలు,టీచర్లు,ప్రేక్షకులతో యాలాల మండల కేంద్రం సందడిగా మారింది.గురువారం కబడ్డి,వాలీబాల్,ఖోఖో పోటీలను నిర్వహించారు.అప్పట్లో ఎంపిపిలుగా ఉన్న కరణం పురుషోత్తంరావు,సాయిలుగౌడులు మండల స్థాయి క్రీడలు నిర్వహించగా తాజాగా ప్రస్తుత ఎంపిపి బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో పోటీలను ఆనవాయితీగా కంటిన్యూ చేయడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా తాండూరు శాసన సభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యే జాతీయ జెండాతో పాటు క్రీడల జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం క్రీడల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే పైలెట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో మండల స్థాయి క్రీడల పోటీలను నిర్వహించడం హర్షనీయమన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలను ఆయన సూచించారు.క్రీడల పోటీలతో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం సాద్యంమవుతోందన్నారు.ఈ ఆటల పోటీల నిర్వాహణతో మారుమూల గ్రామాల పాఠశాలల విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించవచ్చున్నారు. తద్వారా వారిని ప్రోత్సహిస్తే జిల్లా,రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కనబరచడంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు. గత ఏడు సంవత్సరాల క్రితం మండల స్థాయి క్రీడలను నిర్వహించగా ఇప్పుడు బాలేశ్వర్ గుప్తా క్రీడా సమ్మేళనం నిర్వహించడం సంతోషకరమన్నారు.క్రీడా సమ్మేళనం విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగంతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఇలాంటి కార్యక్రమాలకు స్వచ్ఛందగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందివ్వాలని ఆయన కోరారు.ఎంపిపి బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ సహాయ సహకారాలతో మండలం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోందని తెలిపారు.అభివృద్ది అనేది నిరంతర ప్రక్రియగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.మారుమూల గ్రామీణ పాఠశాలల విదార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే సంకల్పంతో మండల స్థాయి క్రీడా సమ్మేళనం నిర్వహించేందుకు పూనుకున్నామన్నారు.దీంతో మూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే ఆస్కారం ఉందన్నారు.ఈ ప్రయత్నంతో కొంతమంది విద్యార్థినీ విద్యార్థులకైనా మేలు జరుగుతోందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిణి రేణుకదేవి,జిల్లా గ్రంధాల చైర్మన్ రాజుగౌడు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్యా విఠల్ నాయక్,వైస్ ఎంపిపి రమేష్,ఎంఇఒ సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,కో అప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షలు అక్బర్‌బాబా,టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్,బస్వరాజ్‌ఆకుల,నాయకులు మెట్లి ఆశన్న,మాజీ సర్పంచు రవీందర్, ఎంపిటిసి పగిడియాల ప్రభాకర్,శేఖర్‌రెడ్డి, లాలూముదిరాజ్, రాంచెందర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి,నర్సిములు,క్రిష్ణ,వివిధ గ్రామాల పాఠశాలల హెచ్‌ఎంలు, పిఇటిలు,నాయకులు,కార్యకర్తలు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలి : లీకి శ్రీనివాస్‌రెడ్డి



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**యాచారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్డి జాగృతి సంఘం అధ్యక్షుడు లీకి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఓసి కులాల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకు తీసుకువచ్చిన రిజర్వేషన్‌ను అమలు చేయకపోవడంతో అగ్రకులాల్లోని నిరుపేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిని ఆదుకునేందుకు తీసుకువచ్చిన రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు వెలపాటి సంధ్యారెడ్డి, అనురుద్రారెడ్డి, జెఎసి ఫౌండర్ మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఝాన్సీలక్ష్మి, పుష్పలత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్‌గా శ్రీశైలం నియామకం

**యాచారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
బిజెపి జిల్లా ప్రొఫెసనల్ సెల్ కన్వీనర్‌గా జుట్టు శ్రీశైలంను బొక్క నర్సింహారెడ్డి నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జుట్టు శ్రీశైలం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్పల్లి అంజయ్యయాదవ్‌లకు గురువారం జుట్టు శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు.



జుట్టు శ్రీశైలంకు నియామక పత్రం అందజేస్తున్న బొక్క నర్సింహారెడ్డి

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సర్చ్

**-తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడు**




మాట్లాడుతున్న తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడు

**యాలాల డిసెంబరు 29,ప్రభాతవార్త :**
శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించనున్నట్లు తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడు పేర్కొన్నారు.గురువారం యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మిత్రానగర్ కాలనీలో పోలీసులు కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించారు.ఈ సర్చ్‌లో పోలీసులు సుమారు 76 వాహనాలనుసీజ్ చేశారు.ఈ సందర్భంగ డిఎస్పీ మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులను, వాహనాలను గుర్తించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకే కార్డన్ అండ్ సర్చ్ నిర్వహాణ ముఖ్య ఉద్దేశమన్నారు.దాంతో పాటు కాలనీల్లో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.నిఘా నేత్రాల ఆవశ్యకతపై ప్రజల్లో డిఎస్పీ అవగహాణ కల్పించారు.అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాణ కల్పించారు.100 డైల్ ఉపయోగాల గురించి డిఎస్పీ వివరించారు.ఈ సర్చ్‌లో తాండూరు రూరల్ సిఐ రాంబాబు,ఎస్ఐ అరవింద్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.వాహనాల పత్రాలను పరిశీలించిన తర్వాత అప్పగించన్నుట్లు పోలీసులు తెలిపారు.

## మంత్రి కెటిఆర్ మామ హరినాథరావుకు ఎమ్మెల్యే నివాళి



హరినాథరావు స్వగృహంలో మంత్రి కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,డిసెంబర్ 29ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వియ్యంకుడు,మంత్రి కేటీఆర్ మామ పాకాల హరినాథరావు మృతి పట్ల ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సంతాపం తెలిపారు.గురువారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి హరినాథరావు భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు.

## కలెక్టరేట్ ముట్టడించిన సిపిఐ



**తాండూరు టౌన్ డిసెంబర్29,ప్రభాతవార్త :**
కలెక్టరేట్ ముట్టడిలో భాగంలో సిపిఐ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్,జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి పండిత్ ఆధ్వర్యంలో ముట్టడించారు.ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకులు మాట్లాడుతూ....అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని అన్నారు.దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని అర్హులైన ప్రతి ఒక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 10లక్షల రూపాయలు ,పెట్రోల్ ,డిజిల్ నిత్యావసర వస్తువుల సరకుల ధరలు తగ్గించాలని పేదవాడికి విద్య,వైద్య ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. దరణిలో ఉన్న భూసమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు పీర్ మహమ్మద్,గోపాల్ రెడ్డి,వెంకటేష్,అనంతయ్య, రవీందర్,మండల కార్యదర్శిలు నర్సింలు,నారాయణ,యేసయ్య,బుగ్గప్ప,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఆర్‌పి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్సీ అబ్యర్థికి విపతిపత్రం అందిస్తున్న గాంగ్యనాయక్

**కుల్కచర్ల డిసెంబర్ 29,ప్రభాతవార్త;**
సిఆర్‌పి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎస్ఎ తెలంగాణ సిఆర్‌పి ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా అద్యక్షుడు గాంగ్యనాయక్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ శాసనమండలి అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు అనుబందంగా ఉన్న సర్వశిక్షా అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వారి డిమాండ్లను సామరస్యపూర్వకంగా పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు.ఉద్యోగ భద్రత,వేతనాల పెంపు తదితర డిమాండ్లను పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర జిల్లా నాయకులు సిఆర్‌పిలు మహిపాల్,కృష్ణయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**కొత్తూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బీజేపీ పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని బీజేపీ కొత్తూర్ మండల అధ్యక్షులు మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎస్సీవాడలో ఇంటి ఇంటికి తిరిగి నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మామిడి భీమ్‌రెడ్డి, అమ్డాపురం నర్సింహ్మాగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలోని దళిత వర్గాల ప్రజలను ఉన్నతమైన స్థానంలో చూడాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వ పథకాలు దళితుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పిన్నింటి నర్సింహ్మారెడ్డి, వెంకటేష్, పోచయ్య, మహేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మధుసూదన్, శివ, నవీన్, వరుణ్‌గౌడ్, విక్రమ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీకర్‌రెడ్డి, ప్రవీణ్, కిష్టయ్య, సత్తయ్య, కృష్ణ, రవి, భాను, నవీన్, మహిపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, చెన్నయ్య, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.



బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు